


ఆదిలాబాద్-మంచిర్యాల

సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం ఫిబ్రవరి 03 , 2024 7 పేజీలు



# మహిళలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశ్యం

## - స్కూల్ యూనిఫామ్ కుట్టే అవకాశం ఎస్‌హెచ్‌జిలకే ఇస్తాం
## - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి02,సూర్య మేజర్ న్యూస్**

మహిళలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని నాగోబా దర్బార్ హాల్‌లో మహిళా స్వయం సహాయక సంఘాలతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గతంలో వైఎస్సార్ సిఎంగా ఉన్నప్పుడు మహిళలకు పావలా వడ్డీకి రుణాలు ఇచ్చారని గుర్తు చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు జీరో వడ్డీకే రుణాలు ఇచ్చారనీ అన్నారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 ఉందని,త్వరలో మహిళలకు రూ.500లకే ఇస్తామని తెలిపారు. స్కూల్ యూనిఫామ్లు కుట్టే అవకాశం స్వయం సహాయక బృందాలకే కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ బిల్లులు కూడా ఎక్కువగా వస్తున్నాయన్న సీఎం.త్వరలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 1450 డ్వాక్రా సంఘాలకు సుమారు రూ.60 కోట్లకుపైగా రుణాలను సిఎం బ్యాంక్ లింకేజి కింద పంపిణీ



చేశారు.ఫార్మర్ ప్రొడ్యూస్ కంపెనీ 25 లక్షలు,కేస్లాపూర్ నాగోబా ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.7 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతకుముందు ముఖ్యమంత్రి నాగోబా ఆలయంలో నాగోబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదరిక నిర్మూలన సంస్థ, వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ ను సందరించారు.కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ,సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్, ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా, ఎస్పీ గౌస్ అలాం,ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్,స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పథకాలను గ్రామ గ్రామాన వివరించాలి

**కడెం,ఫిబ్రవరి02,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండల బీజేపీ కార్యకర్తల సమావేశము శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు పెద్దపల్లి జిల్లా ఇంచార్జి పాల్గొని మాట్లాడుతూ, ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను పూర్తిగా



నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నది అని అన్నారు. చాలా హామీలు ఇచ్చి కేవలం రెండే రెండు హామీలను నెరవేర్చి, ప్రజలకు మేము అన్ని చేసినమని గొప్పలు చెప్పుకోవడం జరుగుతున్నది అని అన్నారు. పది సంవత్సరాలు కాలంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అదోగదు పాలు చేయగా, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేయకుండా, దాన్ని మరింత అప్పుల పాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నది అని అన్నారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేయటానికి పల్లెకు పోదాం కార్యక్రమాన్ని బిజెపి చేపట్టింది అని అన్నారు. ఫిబ్రవరిలో నెలలో 6 నుండి 8 వరకు ప్రతి కార్యకర్త నుండి ప్రతి నాయకుడు వరకు 24 గంటలు ప్రతి గ్రామంలో పర్యటించడం జరుగుతుంది అని అన్నారు. ప్రతి మండలం నుండి రాష్ట్ర స్థాయి నాయకుడు వరకు పల్లెల్లో నిద్ర చేసి, ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ, పది సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాలకు చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం కోసమే పల్లెకు పోదాం కార్యక్రమం బిజెపి నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. గ్రామాల వారిగా సభలు ,సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేసి మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీని, అదిలాబాద్ పార్లమెంటులో బిజెపిని గెలిపించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సామరామేశ్వర్ రెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, మండల అధ్యక్షుడు కిష్టయ్య, సీనియర్ నాయకులు సత్తయ్య యాదవ్, రవీందర్ రెడ్డి, రవీందర్ గౌడ్, రమేష్, రాజేందర్ ,తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిలాబాదును దత్తత తీసుకుంటాం

**... అభివృద్ధి పథం వైపు నడిపిస్తాం**

**... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**



6 లో



# నరకప్రాయంగా మారిన ఆర్టీసీ ప్రయాణం

**ఖానాపూర్ ఫిబ్రవరి2,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సులలో మహిళల రద్దీ ఎక్కువగా ఉండడంతో వృద్ధులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు ఆర్టీసీ బస్సు ప్రయాణం అంటేనే జంకుతున్నారు. బస్సులలో మహిళలు ఎక్కువగా ప్రయాణం చేస్తుండడంతో కూర్చుందాం అంటే సీటు లేక వృద్ధులు అవస్థలు పడుతున్నారు. చిన్నపిల్లలు గలిగిన కుటుంబ సభ్యులు బస్సులలో ప్రయాణించలేకపోతున్నారు. ప్రయాణికుల రద్దీకి సరిపడా బస్సులు లేకపోవడంతో బస్సులలో తొక్కిసలాటలు జరుగుతున్నాయి. కిక్కిరిసిన జనముతో కూడిన బస్సులలో ప్రయాణించాలంటే ప్రజలు భయపడిపోతున్నారు. శుక్రవారం ఖానాపూర్ నుండి బయలుదేరిన బస్సులో కూర్చుందామంటే సీట్లు లేక, నిల్చుందామంటే జాగలేక ఫుట్ బోర్డు పై వేలాడుతూ ప్రజలు ప్రయాణించినారు. ఇలా ప్రయాణించడం వలన జరగకూడని ప్రమాదం ఏదైనా జరిగితే వారి కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి ప్రజలు ఎక్కువగా ప్రయాణించే రూట్లలో బస్సుల సంఖ్య పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎంపిఎల్ సీజన్ వన్ విజేతగా సన్ రైజర్స్ జట్టు

**ఖానాపూర్ రూరల్ ,ఫిబ్రవరి 02,సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో నిర్వహించిన ఎం పి ఎల్ సీజన్ వన్ విజేతగా సన్రైజర్స్ జట్టు నిలిచింది. గత ఐదు



రోజుల నుండి మొత్తం ఐదు జట్టులు క్రీడలో పాల్గొనగా ఫైనల్ ఆటకు సన్రైజర్స్ వర్సెస్ మస్కాపూర్ వారియర్స్ మధ్య సాగిన ఆట భారీ ఉత్కంఠతో క్రీడ కొనసాగింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా వెంకట్ రాములు నిలిచారు.రన్నర్ ఆఫ్‌గా వారియర్స్ టీం నిలిచింది. మొదటి విజేతకు పదివేలు,రెండవ విజేతకు ఐదువేల నగదు బహుమతి,కప్పులను యు ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఉప్పు సాయిరాం క్రీడాకారులకు టోర్నీ నిర్వహణకు కావలసిన ఖర్చు నిర్వహించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగజేసి భవిష్యత్తుకు పునాదిగా ఉంటుందని గ్రామస్తులు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడిధల మహేందర్, ఉప సర్పంచ్ సాగర్, మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ మాజీద్, గజేందర్ గ్రామస్తులు రాజారెడ్డి, భాశెట్టి నరసయ్య టోర్నీ నిర్వాహకులు సన్నీ, రాజేందర్, శరత్,అఫ్జల్, ఆసిఫ్,వెంకటేష్, సాయి, గంగాధర్ సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో పత్యేక అధికారుల బాధ్యతలు

## - ముగిసిన సర్పంచ్ ల పదవికాలం

**పెంబి, ఫిబ్రవరి 2, సూర్య మేజర్ న్యూస్:**



రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ ల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం పాలన వ్యవస్థకు ఇబ్బందులు కలగకుండా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా పెంబి మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ ల పదవి బాధ్యతలు ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు శుక్రవారం చేపట్టారు. మండలంలోని పెంబి గ్రామ పంచాయతీకి సర్పంచ్ పూర్వ చందర్ గౌడ్ గత 5 ఏళ్లుగా కొనసాగగా శుక్రవారం ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.మండలంలోని మందపెల్లి, పసుపుల,హరిచంద్ తండా కొరకంటి తండా గ్రామాలలో ఎంపీవో రత్నాకర్ రావు, లోతర్య,తాటిగూడ, పుల్గం పాండ్రి గ్రామాలకు తహసీల్దార్ దుర్వ లక్ష్మణ్ బాధ్యతలు చేపట్టారు. మిగిలిన పలు గ్రామాలలో తదితరులు బాధ్యతలు స్వీకరించారు.

## గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు

**గుడిహత్నూర్, ఫిబ్రవరి02, సూర్య మేజర్ న్యూస్,**

గుడిహత్నూర్ మండలంలోని గ్రామ పంచాయతీలకు సర్పంచుల పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది గుడిహత్నూర్, గ్రామ పంచాయతీకి బిఅరుణ ఎంపీడీవో ఫోన్ నెంబర్ 9398718860,బెల్లూరి కవిత రెడ్డి తాసిల్దార్ ఫోన్ నెంబర్,9701669499, గర్కంపేట్ సుధాకర్ రెడ్డి ఏపీఓ ఫోన్ నెంబర్,8247551753,, గోండు హర్కపూర్ డాక్టర్ రాథోడ్ జీవన్ పశు వైద్య కారి , ఫోన్ నెంబర్ 831759983 కమలాపూర్ సుధాకర్ రెడ్డి ఏపీఓ,లింగపూర్ రాథోడ్ జీవన్ పశు వైద్య కారి, మచ్చపూర్ భాగ్యలక్ష్మి డిటిపి తాసిల్దార్ ,మల్కపూర్ సుధాకర్ రెడ్డి ,మాన్కపూర్ భాగ్యలక్ష్మి మన్నూరు కవితా రెడ్డి తాసిల్దార్,ముత్నూర్ తాండా అరుణ ఎంపీడీవో,రాఘపూర్ భాగ్యలక్ష్మి డిటిపి తాసిల్దార్, సీతాగోంది సుధాకర్ రెడ్డి సంభుగూడా కవితా రెడ్డి తాసిల్దార్ సోయంగూడా డాక్టర్ రాథోడ్ జీవన్ ,సూర్యగూడా డాక్టర్ జీవన్ తోషం భాగ్యలక్ష్మి తోషం తాండా భాగ్యలక్ష్మి ఉమ్రి రాథోడ్ జీవన్ వైజాపూర్ సుధాకర్ రెడ్డి గుర్జ కవిత రెడ్డి తాసిల్దార్ కొల్హారి కవిత రెడ్డి, తాసిల్దార్,బెల్లూరి కవిత రెడ్డి తాసిల్దార్, గర్కంపేట్ సుధాకర్ రెడ్డి ఏపీఓ గోండు హర్కపూర్ డాక్టర్ జీవన్ రాథోడ్, పశు వైద్యాధికారి కమలాపూర్ సుధాకర్ రెడ్డి లింగపూర్ డాక్టర్ రాథోడ్ జీవన్ పశు వైద్యాధికారి,మచ్చపూర్ భాగ్యలక్ష్మి డిప్యూటీ తాసిల్దార్,మల్కపూర్ సుధాకర్ రెడ్డి, మాన్కపూర్ భాగ్యలక్ష్మి డిప్యూటీ తాసిల్దార్, మన్నూరు కవితారెడ్డి తాసిల్దార్ ముత్నూర్ తాండా అరుణ, ఎంపీడీవో,రాఘపూర్ భాగ్యలక్ష్మి డిప్యూటీ తాసిల్దార్ సీతాగోంది సుధాకర్ రెడ్డి సంభుగూడా కవితారెడ్డి తాసిల్దార్, సోయంగూడా డాక్టర్ రాథోడ్ జీవన్ సూర్యగూడా డాక్టర్ రాథోడ్ జీవన్ పశు వైద్యాధికారి,తోషం భాగ్యలక్ష్మిడిప్యూటి తాసిల్దార్ తోషం తాండా భాగ్యలక్ష్మి, డి ప్యూటీ తాసిల్దార్ ఉమ్రి డాక్టర్,రాథోడ్ జీవన్ వైద్యాధికారి, వైజాపూర్ సుధాకర్ రెడ్డి ఏపీ ఓ, గుర్జ కవితా రెడ్డి తాసిల్దార్, కొల్హారి కవితా రెడ్డి తాసిల్దార్ శాంతాపూర్ డాక్టర్ రాథోడ్ జీవన్ పశు, వైద్యు అధికారిలు ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు.

## ఉద్యోగులను నిరాశ పరిచిన బడ్జెట్

**ఆదిలాబాద్ , ఫిబ్రవరి02, సూర్య మేజర్ న్యూస్,**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేసిందని టిఎస్ యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ స్వామి, వి అశోక్ లు అన్నారు. వేతన జీవుల ఇన్ కం టాక్స్ స్లాబులను సవరించకపోవడం, ఐటి పరిమితిని పెంచకపోవడం,కొత్త రిజీమ్‌లో మినహాయింపులకు అవకాశం ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లనున్నది. కార్పొరేట్ల ఐటి రేటును 30 శాతం నుండి 22 శాతానికి తగ్గించడం వల్ల ఈ ప్రభుత్వం ఎవరి పక్షం వహిస్తున్నదో అర్థం చేసుకోవచ్చు. మరోపక్క విద్యారంగానికి నిధులు తగ్గించడం వల్ల ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమయ్యే చర్యలను వేగవంతం చేసినట్లయింది. కావున కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యోగులకు మేలు చేకూర్చేలా బడ్జెట్లో సవరణలు చేయాలని,విద్యా,వైద్యానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.

## ప్రాక్టికల్ పరీక్షల పరిశీలన

**బెజ్జూర్, ఫిబ్రవరి 02, సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షలను శుక్రవారం జిల్లా పరీక్షల విభాగం సభ్యులు రాజయ్య,అతియా పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం,ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 71 మంది పరీక్షలు రాస్తున్నారని,ఈ పరీక్షలు ఈనెల 5వ తేదీన ముగియనున్నట్లు ఎస్ఓ అరుణ తెలిపారు.పరీక్షలు సజావుగా నిర్వహించాలని వారు ప్రధానోపాధ్యాయురాలిని ఆదేశించారు.




## గుడిహత్నూర్ గ్రామపంచాయతీలో బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో



**గుడిహత్నూర్ జనవరి 02 మేజర్ సూర్య న్యూస్**

గుడిహత్నూర్ గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారినిగా బి అరుణ ఎంపీడీవో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు సర్పంచుల పదవీకాలం ముగించడంతో ప్రత్యేక అధికారులకు బాధ్యతలు ఇచ్చారు అనంతరం శాలువాతో సన్మానించి పుష్పగుచ్చలు అందించారు ఎంపీడీవో బి అరుణ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలన కల్పనా తో పాటు నాణ్యమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ మాణిక్ ప్రభు పంచాయతీ సెక్రెటరీలు చక్రవర్తి, అజ్మత్ ఖాన్ కారబారి అమీర్ అలీ గ్రామపంచాయతీ సిబ్బంది శ్రీనివాస్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ పట్టణ నూతన సీఐ గా శుక్రవారం టి. శంకరయ్య




**కాగజ్ నగర్,ఫిబ్రవరి 02,సూర్య మేజర్ న్యూస్**

సీఐ (ఇన్సపెక్టర్)గా శుక్రవారం టి. శంకరయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు కాగజ్ నగర్ టౌన్ సీఐ గా విధులు నిర్వహిస్తున్న బుద్దే స్వామి ను పోలీస్ ఉన్నతాధికారులు రామగుండం కమిషనరేట్ కు బదిలీ చేయగా, ఆయన స్థానంలో ఖమ్మం జిల్లా లో సేవలు అందిస్తున్న శంకరయ్య ను కాగజ్ నగర్ టౌన్ సీఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించిన సీఐ శంకరయ్య ను పట్టణ ఎస్సైలు, ఏఎస్సై లు పోలీస్ సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐ శంకరయ్య మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని, పట్టణ ప్రజలకు ఏ సమస్యలు ఎదురైనా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని అన్నారు. పట్టణ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కాగజ్ నగర్ డిఎస్పీ కరుణాకర్ ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

## అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం అన్నప్రాసన



**మంచిర్యాల,ఫిబ్రవరి02,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఏసీసీ 3 అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్ ఎన్. పద్మ చిన్నారులకు అన్నప్రాశన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిడ్డకు మొదటి ఆరు నెలలు తల్లి పాల ప్రాముఖ్యత, అరు నెలల నిండిన తర్వాత అనుబంధ ఆహారంపై తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్ వాడీ కేంద్రంలో అందిస్తున్న సేవలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఛాంపియన్షిప్ ట్రోఫీ ఆవిష్కరణ




**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 2 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి పట్టణం ఆర్యవైశ్య భవన్లో ఫిబ్రవరి 4నకీ.శే.కాక .వెంకటస్వామి స్మారకార్థం జరిగే నేషనల్ లెవెల్ యోగా,కరాటే ఛాంపియన్షిప్ పోటీల టోర్నమెంట్ ట్రోఫీని స్థానిక వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ.దేవయ్య,ఎస్ఐ,రమేష్,యోగ గురువురాజలింగు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎనగందుల వెంకటేష్ మాట్లాడుతూ పోటీలలోపాల్గొని విద్యార్థిని విద్యార్థులకు భోజన వసతి కల్పిస్తున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్&పోలీస్ అధికారులు,జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ప్రత్యేక అధికారుల పాలన

**బోథ్ ఫిబ్రవరి 02,సూర్య మేజర్ న్యూస్**

గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌ల పదవి కాలం గురువారంతో ముగియడంతో,ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నుండి ప్రత్యేక అధికారుల ద్వారాపాలనా మొదలైంది.స్థానిక బోథ్ మండలంలో గల 33 గ్రామపంచాయతీలలో ఏడుగురు గజిటెడ్ అధికారులను నియమించడం జరిగింది. ఇందులో తహసీల్దార్, ఎంపీడీవో, డిప్యూటీ తహసీల్దార్ , ఎంపీవో, ఎ.ఓ, ఎ. ఈ. లను 33 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది.గతంలో సర్పంచుకు మరియు ఉపసర్పంచ్ కు చెక్ అధికారం ని ఇవ్వగా ప్రస్తుతం ప్రత్యేక అధికారికి మరియు కార్యదర్శికి కలిపి చెక్ పవర్ ఇవ్వడం జరిగింది.

### కృతజ్ఞతలు తెలిపిన ఎంపీపీ

తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సర్పంచులకు ఎంపీపీ తుల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. తన మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ప్రత్యేకమైనదని వారి సేవలను కొనియాడారు.పెండింగ్ బిల్లులతో సర్పంచుల అవస్థలు మన ఊరు-మన బడి కార్యక్రమాల ద్వారా చేపట్టిన పనులు పూర్తయినా బిల్లులు రాలేదు. కొన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్మికుల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని చోట్ల పంచాయతీల నిధులను విద్యుత్ బిల్లులు, సిబ్బంది వేతనాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి అని, చిన్న గ్రామపంచాయతీలలో పరిస్థితి దారుణంగా ఉందని సర్పంచు లు తెలుపడం జరిగింది.

## అల్ఫోర్స్, ఇ-టెక్నో విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

**నిర్మల్ ఫిబ్రవరి 2, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు క్రీడల పట్ల దృష్టి సారించాలని మరియు వాటిలో పాల్గొనేందుకు ఉత్సాహాన్ని వ్యక్తపర్చాలని తద్వారా ఘన విజయాలను సాధించే విధానాలను సులభంగా తెలుసుకోగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక ఆదర్శ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందనసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన రగ్బీ క్రీడల్లో అవగాహన కల్పించడానికై మరియు పోటీతత్వం పెంపుదలకై విద్యార్థులకు విధిగా పాఠశాల స్థాయి నుండే వివిధ క్రీడల్లోని విషయాలను తెలిపి, శిక్షణ ఇప్పించాలని కోరారు తద్వారా వారు ఘనవిజయాలను అత్యధికంగా సాధించగలుతారని చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో నిర్మల్ జిల్లాలో నిర్వహింపబడిన జిల్లా స్థాయి రగ్బీ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి 9 మంది విద్యార్థులు అసమాన ప్రతిభను కనబర్చడమే కాకుండా త్వరలో యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి పోటీలకు సైతం ఎంపికైనారని హర్షం వ్యక్తం చేశారు.ఎంపికైన వారి వివరాలు: రామకృష్ణ, రోహన్ సింగ్, అనిష్, హిమవర్షిని, దర్శిని, భక్తి, మైరా జరీన్, మధూష మరియు మనూష, 7వ తరగతి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు



సూర్య



# 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండాలి

## - ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్పతి నాయక్




**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి02, సూర్య మేజర్ న్యూస్:**

18, 19 సం.లు వయస్సు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండాలని, 100 శాతం స్పష్టమైన జాబితా రూపొంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్పతి నాయక్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఫోటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో మంచిర్యాల, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు బదావత్ సంతోష్, ఆశిష్ సంగ్వాన్, హేమంత్ బొర్కడే, అదనపు కలెక్టర్లు బి.రాహుల్, శ్యామలాదేవిలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు,బి.ఎల్.ఓ.సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం-2024లో భాగంగా 6, 7,8 ఫారముల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేని 100 శాతం స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని, 18, 19 సం.లు వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు తమ వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వయస్సు అర్హత గల దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు చేసేందుకు వయస్సు నిర్ధారణ కొరకు జనవరి 1, 2024ను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రీ-రివిజన్ యాక్టివిటీ, రివిజన్ యాక్టివిటీలుగా విభజించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాల పున:వ్యవస్థీకరణ, ఎలక్టోరల్ రోల్ వ్యత్యాసాల తొలగింపు, ఫొటో ఓటరు జాబితాలో ఓటర్ల ఫొటోలు స్పష్టంగా కనబడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సెక్షన్స్/పార్ట్స్ పున:నిర్మాణం, పోలింగ్ కేంద్రాల ప్రదేశాల ఖరారుతో పాటు అనుమతులు పొందుట, 1 నుండి 8 ఫారములు,ముసాయిదా జాబితా తయారుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 6వ తేదీన పారామీటర్లు పరిశీలించి తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది ప్రచురణ కొరకు పూర్తి వివరాలతో జాబితా రూపొందించడం జరుతుందని, 8వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందనని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫోటో ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో జాబితా రూపకల్పనకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గంలో 287, చెన్నూర్లో 227, బెల్లంపల్లిలో 227 పోలింగ్ కేంద్రాలలో 741 మంది బూత్ స్థాయి అధికారులను నియమించడం జరిగిందని, నూతన ఓటరు నమోదు, జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపులకు అందిన దరకాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 60 రోజులలో 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా పని చేయాలి

## - సింగరేణి సంస్థ ఎండి ఎన్ బలరాం

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 2, సూర్య మేజర్ న్యూస్ :**

6 0 రోజులలో 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా రోజుకు 2.3 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి రవాణా చేయాలి అని ,దేశ ఇంధన అవసరాల కోసం 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి అని శుక్రవారం హైదరాబాదులో సింగరేణి భవన్ నుంచి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తెలియచేశారు. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి జిఎం కార్యాలయంలో వీడియో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో దేశ, రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చేందుకు వీలుగా ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ సాధించాల్సిందేనని.. దీని కోసం అందరూ సమష్టిగా, ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగాలని, బొగ్గు ఉత్పత్తి పురోగతి, నూతన ప్రాజెక్టులపై ఆయన మాట్లాడారు. రానున్న వేసవిలో విద్యుత్ డిమాండ్ గరిష్టంగా ఉంటుందని.ఈ నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిరాటంకంగా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి వీలుగా సింగరేణితో ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ కేంద్రాలకు తగినంతగా బొగ్గు రవాణా చేయాలని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి మిగిలిన రెండు నెలల కాలంలో ఇంకా 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకు కనీసం 2.3 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి చేస్తే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా ఆశాజనంగా ఉందని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 10 నెలల కాలంలో 56.7 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకోగా 56.3 మిలియన్ టన్నులను సాధించగలిగామని, గత ఏడాది ఇదే సమయానికి సాధించిన ఉత్పత్తి లక్ష్యంపై 4 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే 56.7 మిలియన్ టన్నుల బొగ్గు రవాణాను లక్ష్యంగా నిర్దేశించుకోగా... 57.23 మిలియన్ టన్నులను రవాణా చేశామని.. గత ఏడాదితో పోల్చితే బొగ్గు రవాణా విషయంలో 6 శాతం వృద్ధి నమోదైందని వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 344 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించామని.గత ఏడాదితో పోల్చితే 4 శాతం అధికమన్నారు. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 60 రోజుల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి వీలుగా రోజుకు 15.6 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తి పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా భూపాలపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాల్లో ఉత్పత్తి పెంపుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయా ఏరియాల జీఎంలను ఆదేశించారు. ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్టర్లు నిర్దేశిత సంఖ్యలో యంత్రాలను అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు. వారి పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలన్నారు.అలాగే నూతన ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తూ... ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టాలనుకున్న ఒడిశా లోని నైనీ కోల్ బ్లాక్, కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్ మైన్, బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి ఓసీ, ఇల్లందు ఏరియాలోని జేకే ఓసీ గని ప్రారంభానికి కావాల్సిన అటవీ, పర్యావరణ అనుమతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొత్తం 19.80 మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టులను వీలైనంత త్వరగా ప్రారంభించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించుకోవాల్సిన రామగుండం-3 ఏరియాలోని ఆర్జీ కోల్ మైన్, బెల్లంపల్లి ఏరియాలోని ఎంవీకే ఓసీకి సంబంధించి అనుమతుల కోసం ప్రయత్నాలను ముమ్మరం చేయాలి అని ఎండి బలరాం తెలిపినారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఎం శ్రీనివాస్,వి పురుషోత్తమ రెడ్డి, డీజీమ్ ఐడ్ చిరంజీవులు,సీనియర్ ఐటి ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల్లో మొదలైన ప్రత్యేక అధికారుల పాలన

## - పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారులు

**చింతలమానెపల్లి,ఫిబ్రవరి02,సూర్య మేజర్ న్యూస్ :** సర్పంచ్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది ఎంపీడీవో, తాసిల్దార్, ఎంపీఓ, డి టి, ఇంజనీరింగ్ విభాగం నుండి గెజిటెడ్ స్థాయి అధికారులను ప్రభుత్వం ప్రత్యేక అధికారులుగా నియమించింది. సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడంతో పదేళ్ల తర్వాత గ్రామాలు మళ్లీ ప్రత్యేక పాలనలోకి వెళ్లాయి. మండల ప్రత్యేక అధికారిగా కుటుంబరావు నియమితులయ్యారు. చింతలమానెపల్లి మండలంలో 19 గ్రామ పంచాయతీలకు గాను తాసిల్దార్ నాగరాజుగౌడ్ కు దిందా, గూడెం, కర్జవెల్లి, రణవెల్లి, రుద్రాపూర్ గ్రామాలు, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి కి బాబాపూర్, బాబాసాగర్, బూరెపల్లి, రవీంద్ర నగర్- వన్ రవీంద్ర నగర్ -టు, డిప్యూటీ తాసిల్దార్ మస్కూరలి కి బాలాజీ అనుకోడ, డబ్బా, గంగాపూర్, లంబాడిహెట్టి గ్రామాలు, ఏ ఈ ఉదయ్ కి ఆడిపల్లి, హేటిగూడ, కోర్సిని, కోయపల్లి గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించారు.



## పునర్నిర్మాణ భహిరంగసభకు తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు





**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 2, సూర్య మేజర్ న్యూస్.**

ఇంద్రవెల్లి వేదికగా తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ భహిరంగ సభకు చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో మందమర్రి మండలం, పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అనంతరం ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి మొట్ట మొదటి భహిరంగ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ శంఖారావం మోగించేందుకు ఏర్పాటు చేసిన చలో ఇంద్రవెల్లి పునర్నిర్మాణ సభకు శుక్రవారం మందమర్రి పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సోతుకు సుదర్శన్ ఆధ్వర్యంలో బయలుదేరిన బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. మందమర్రి మండలం అందుగుల పేట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కదారి జీవన్ కుమార్ ఆద్వర్యంలో పెద్దఎత్తున పునర్నిర్మాణ సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం రాకముందు 6 గ్యారెంటీ తో పాటుగా అమలు, ఇతర సంక్షేమ పథకాలపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ల రమేష్, నెరువట్ల శ్రీనివాస్, ఎండి జమీల్, ఎండి సుకూర్, కడలి శ్రీనివాస్, మంద తిరుమల్ రెడ్డి, పుల్లూరి లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్, ఆలం శంకర్, జమాల్పురి నర్సోజి, బూడిద శంకర్, కనకం రాజు, జవిధ్ ఖాన్, లూథర్, ఓడ్నాల కొమురయ్య, గడ్డం రజినీ, రాధ, ఏటూరి సత్యనారాయణ, వేముగంటి రవీందర్, ఆకుదారి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, వడ్లకొండ రంజిత్ గౌడ్, బండారి శ్రీనాథ్, శ్రీరాముడు, సాయి, వీరితో బాటు అందుగులపేట నుండి గ్రామ అధ్యక్షులు కాలువ కుమార్, రెగుంట రాజయ్య , శేకర్, నాసర్, హనుమంతు, మల్లేష్, పోశం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భోసి పాఠశాలకు వంట పాత్ర విరాళం

**కుభీర్,ఫిబ్రవరి 02,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలం భోసి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు బోసి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి, విడిసి కమిటీ అధ్యక్షుడు ఉత్తమ్ భాలేరావు, పాఠశాల కమిటీ సభ్యులకు వంట పాత్ర విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కోసం విద్యార్థుల సంఖ్యకు సరిపడా వండేందుకు వీలుగా వంట పాత్ర అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు శివరాత్రి ఆనంద్,మోహన్ గౌడ్,సొసైటీ వైస్ చైర్మన్ పసుల నాగనాథ్,ఎస్ఎంసి చైర్మన్ బాయి నాగేష్, విఠల్,ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు వందన,గంగాధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## సీఎం సభకు కదిలిన కడెం కాంగ్రెస్ నాయకులు

**కడెం,ఫిబ్రవరి2 సూర్య మేజర్ న్యూస్**

కడం మండల్ నుండి ఇంద్రవెల్లి సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కడెం కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున బయలు దేరి, పాల్గొన్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, భూషణ్, రమేష్, ముస్కు రాజేందర్ రెడ్డి, మాదాసు రాజేశ్వర్, కసుల భూమన్న ,దామోదర్ రెడ్డి, నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, తదితరులు వెళ్లారు.



## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**గుడిహత్నూర్: ఫిబ్రవరి02,మేజర్ సూర్య న్యూస్**

మండలంలోని శాంతపూర్ గ్రామానికి చెందిన సాబ్లే అవినాష్ శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్ఐ రాథోడ్ బలిరాంతెలిపారు. ఏఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం అవినాష్ కొన్ని వ్యాపారం చేస్తున్నాడునెలల నుండి వ్యాపారం చేస్తున్నాడు వ్యాపారంలో నష్టం రావడంతో తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది క్షణికావేశంలో ఇంట్లో ఉయ్యాలకు ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుడి భార్య సాబ్లే శిల్ప ఇచ్చిన ఫిర్యాదుతో మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బలిరాం తెలిపారు.

## నర్సింగ్ ఆఫీసర్ జాబ్ కొట్టిన మహిళకు ఘనంగా సన్మానం

**కుబీర్,ఫిబ్రవరి 02,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రానికి చెందిన గోరేకర్ కాశీనాథ్-శత్యశీల దంపతుల కుమార్తె గోరేకర్ సౌందర్య తెలంగాణ రాష్ట్రం ఇటీవల విడుదల చేసిన నర్సింగ్ ఆఫీసర్ ఫలితాలలో నియమితులై జాబ్ సాధించినందుకు గాను కుబీర్ మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ రాజన్న ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌందర్య భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు.



## బతికుండగానే చంపేసిన అధికారులు



**బెజ్జూర్,ఫిబ్రవరి02,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని ఊట్సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల మద్దిగూడ గ్రామానికి చెందిన ఆత్రం బాపు(80) అనే వృద్ధుడికి గత మూడు సంవత్సరాలనుండి పెన్షన్ డబ్బులు రాక నానా ఇబ్బందులు పడుతున్నాడు. వయస్సు పెరిగిపోవడంతో తన పనులు తాను చేసుకోవడంలో కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. సజావుగ వస్తున్న పెన్షన్ ను పంచాయతీ కార్యదర్శి మండల అధికారులు బాపు బ్రతికి వుండగానే చనిపోయాడని రికార్డులో రాయడంతో ఈ వృద్ధుడి పెన్షన్ ఆగిపోయిందని వాపోతున్నారు. గత ప్రభుత్వంలో మండల,జిల్లా అధికారులకు మొర పెట్టుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితుడు అవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెన్షన్ వచ్చేలా చేయాలని బాధితుడు బాపు అతని కుమారుడు పొట్టి వేడుకుంటున్నారు.

## తెలంగాణ పునర్నిర్మాణ సభకు బయలుదేరిన బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు

**బెల్లంపల్లి,ఫిబ్రవరి 02,సూర్య మేజర్ న్యూస్**, బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ పిలుపు మేరకు ఛలో ఇంద్రవెల్లి తెలంగాణ పునర్నిర్మాణ సభకు బయలుదేరిన బెల్లంపల్లి టౌన్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబ,టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి,టీపీసీసీ సభ్యులు చిలుముల శంకర్,మాజీ పట్టణ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ,అభిమానులు హాజరైయ్యారు.



# ఆదిలాబాదును దత్తత తీసుకుంటాం

## ... అభివృద్ధి పథం వైపు నడిపిస్తాం

## ... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి02,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకొని అభివృద్ధి పథం వైపు నడిపిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక- ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ్య (సీతక్క), రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఐ.టి., ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, కామర్స్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, శాసన మండలి సభ్యులు బల్మూరి వెంకటేష్, మహేష్ గౌడ్, మంచిర్యాల, చెన్నూర్, బోథ్, ఖానాపూర్, ఆసిఫాబాద్, వేములవాడ నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, గడ్డం వివేకానంద, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు, కోవ లక్ష్మి, శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇది ప్రజల కోసం ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వమని, ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 38 కోట్ల 20 లక్షల రూపాయలతో రోడ్లు, భవనాలు, అమరవీరుల స్మృతివనం అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యతనిస్తూ సంక్షేమం, అభివృద్ధి కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని, తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని, 1 లక్ష మంది ఆడబిడ్డల సమక్షంలో 500 రూపాయలకు సిలిండర్ పథకాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఉచిత వైద్య సేవల పరిమితిని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు, సదర్మాట్ ప్రాజెక్టును పూర్తి చేసి, కడెం ప్రాజెక్టుకు మరమ్మత్తు చేస్తామని, సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి సాగునీటి రంగంలో నూతన సంస్కరణలతో అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. మారుమూల గ్రామాలకు రహదారులు నిర్మించి జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేసి అభివృద్ధికి బాటలు వేస్తామని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా ఉద్యోగాల కల్పన కోసం కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి భరోసా ఇస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధికి కృషి చేస్తామని, పేదలు, అట్టడుగు, అణగారిన వర్గాల పక్షాన నిలుస్తామని, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఆదివాసీ ప్రజల జీవితాలలో మార్పు తీసుకువస్తామని, ప్రజల కలలను నిజం చేసేందుకు ప్రభుత్వం పని చేస్తుందని, ధరణిలో భూములు కోల్పోయిన అర్హులైన వారికి భూములు తిరిగి వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఆదివాసీ ముద్దు బిడ్డ రాంజీగోండ్ కొమురంభీం జల్-జంగల్ - జమీన్ నినాదంతో బ్రిటీష్ వారిని ఎదురించి పోరాడిన యోధుడని, ఇదే స్ఫూర్తితో ఆదివాసీ ప్రాంతాలలో రహదారులు, త్రాగునీరు, ఆదివాసీ బిడ్డలకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేయడం జరుగుతుందని తెలిపారు. అమరుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలే కాకుండా ఇల్లు నిర్మించుకోడానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆదివాసీ, గిరిజన కుటుంబాల ఆత్మగౌరవాన్ని నిలబెడతామని అన్నారు. నాగోబా ఆలయ అభివృద్ధికి 7 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, 10 కోట్ల రూపాయలతో పాఠశాలల్లో తరగతి గదుల నిర్మిస్తున్నామని, ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలో 7 వేల మంది ఆడబిడ్డలకు స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, రాబోయే 15 రోజుల్లో మంత్రివర్గ ఆమోదంతో 15 వేల కానిస్టేబుళ్ళ పోస్టులు భర్తీ బాధ్యతగా నిర్వహిస్తామని అన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# సింగరేణిలో ఉద్యోగం అదృష్టంగా భావించాలి

## - ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 2, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో ఉద్యోగం దొరకడం అదృష్టంగా భావించి కార్మికులు అందరూ సింగరేణి అభివృద్ధికి సహకరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) బ్రాంచ్ కార్యదర్శి, కార్పొరేట్ చర్చల కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిలో పదోన్నతి పొందిన కార్మికులకు గని మేనేజర్ భూ శంకరయ్యతో కలిసి పదోన్నతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది కార్మికులు చాలా రోజుల నుండి విధులకు రావడంలేదని, అలాంటి కార్మికుల విధానాల వలన వారు, వారి కుటుంబ సభ్యులు చాలా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటువంటి కార్మికులు ఇప్పటికైనా వారి ఆర్థిక ఇబ్బందిని గుర్తించి, విధులకు రావాలని, విధులకు రావడానికి సిద్ధంగా ఉన్న కార్మికులకు ఉద్యోగం చేసుకునే విధంగా సహాయం చేయడానికి ఏఐటీయూసీ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని, సింగరేణిలో ఉద్యోగం దొరకడం అదృష్టంగా భావించాలని అన్నారు. అనంతరం 2022-23 సంవత్సరంలో ఉత్తమ సింగరేణి కార్మికుడిగా ఎన్నికై కొత్తగూడెంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ చేతుల మీదుగా సన్మానించబడిన కేకే 5 గని ఎస్డిఎల్ ఆపరేటర్ జెస్సీ రాజు కు, అదేవిధంగా జనవరిలో జరిగిన కోలిండియా హాకీ టోర్నమెంట్లో సింగరేణి గోల్డ్ మెడల్ సాధించగా, హాకీ జట్టు క్రీడాకారులైన కేకే 5 గనికి చెందిన కార్మికులు శివ, క్రాంతి లను ఏఐటీయూసి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు వెల్ది ప్రభాకర్, నాగేశ్వర్ నాయక్, బ్రాంచ్ సోషల్ మీడియా ఇంచార్జ్ గోవిందుల రమేష్, గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి ప్రేంలాల్, నాయకులు సట్ట కొండయ్య, గుమ్మడి సంపత్, మారం రాజు, రాజేందర్ నాయక్, జవ్వాజి శ్రీనివాస్, రాంబాబు, భగవాన్ రెడ్డి, పంగ చంద్రశేఖర్, తిరుపతి, గట్టయ్య, బానయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం అదనపు బస్సులు నడపాలి

## -భైంసా నగర ఏబీవీపీ కార్యదర్శి చంద్రకాంత్

**భైంసా,ఫిబ్రవరి 02,సూర్య మేజర్ న్యూస్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) భైంసా శాఖ ఆధ్వర్యంలో భైంసా బస్ డిపో మేనజర్ అమృత కు భైంసా నగర ఏబీవీపీ కార్యదర్శి చంద్రకాంత్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బస్సులు నడపాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సరైన సమయానికి బస్సులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగి విద్యార్థులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు.అలాగే బస్సులు సమయానికి రాక కళాశాల,పాఠశాలకు వెళ్లే విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.సమయాన్ని మించి ప్రయాణం చేస్తున్నారని,దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.విద్యార్థులు కళాశాల నుండి తిరిగి ఇంటికి వెళ్ళడానికి దాదాపు రాత్రి 9 గంటల సమయం పడుతుదని.కావున ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కళాశాల విద్యార్థులకు ఉదయం సాయంత్రం అదనపు బస్సులను కేటాయించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తుందని అన్నారు.లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శశి, విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ చంద్రగిరి,శివ కుమార్,ప్రకాష్, తదితులు పాల్గొన్నారు.



# ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 2, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని భూనిర్వాసితులు, సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పిల్లలకు, వారి భార్యలకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో డిప్లమా కంప్యూటర్ అప్లికేషన్స్ (డిసిఏ), స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరడం జరుగుతుందని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసిఏ (కంప్యూటర్స్) శిక్షణ తరగతులను మందమర్రి పట్టణ మార్కెట్ ప్రాంతంలోని మాయ కంప్యూటర్స్ లో సోమగూడెం, మందమర్రి, రామకృష్ణాపూర్, చుట్టుపక్క పరిసర గ్రామాల మహిళలకు ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, అలాగే పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలోని యోగా హాల్లో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 3 నుండి 7 తారీకు లోపు వారి ఎస్ఎస్సి మెమో, ఆధార్ కార్డ్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, తండ్రి లేదా భర్త సింగరేణి ఉద్యోగి అయినట్లయితే వారి ఐడెంటిటీ కార్డు లేదా జీతం చిట్టి తదితర జిరాక్స్ లతో పాటు దరఖాస్తు ఫారాన్ని ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని పర్సనల్ విభాగం, సింగరేణి సేవా సమితి విభాగంలో అందజేయాల్సిందిగా ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తెలిపారు.

# బండి సంజయ్‌ను కలిసిన నిర్మల్ రైల్వే కమిటీ సభ్యులు

**నిర్మల్ ఫిబ్రవరి 2, సూర్య మేజర్ న్యూస్**



న్యూఢిల్లీలో కరీంనగర్ లోక్ సభ సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌ని ఆదిలాబాద్ టు ఆర్మూర్ రైల్వే లైన్ నిర్మల్ జిల్లా కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి రైల్వే లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ రైల్వే లైన్ ఏర్పడితే జరిగే అభివృద్ధి పనుల గురించి ఆయనకు వివరించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి రైల్వే మంత్రికి ఈ సమస్యను తీసుకెళ్తానని తెలిపారు.

## ఆదర్శ దివ్యాంగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ ఫిబ్రవరి 2, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆదర్శ దివ్యాంగుల సంఘం నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా భగవాన్, జిల్లా అధ్యక్షులు ముత్యం, ఉపాధ్యక్షులుగా భోజన్న, మండల అధ్యక్షులుగా విజయ, జనరల్ సెక్రటరీగా గంగాధర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో గౌరవ అధ్యక్షులుగా న్యాయవాది దేవిదాస్, వైద్యులు ప్రమోద్ చంద్ర రెడ్డి, తదితరులు ఉన్నారు.

## 'డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు'

**నిర్మల్ ఫిబ్రవరి 2 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మార్క్ రోడ్డు నెంబర్ 7లోని డ్రైనేజీ సమస్య అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ కమిషనర్ సివిఎన్ రాజు సంబంధిత అధికారులతో ఆ కాలనీలో పర్యటించారు. డ్రైనేజీ వాటర్ కాలనీలోని రోడ్డుపై నిలవడంతో సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ దేవిదాస్ కు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన శ్రీహరి రావు

**నిర్మల్, ఫిబ్రవరి 2, సూర్య మేజర్ న్యూస్**



చలో ఇంద్రవెల్లి కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ను శుక్రవారం నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పీవీ రమణ రెడ్డి, మామడ మండల మాజీ జెడ్పిటీసీ రఫీ, శేకర్, జీవన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు,

# ఆయా పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం




**నిర్మల్ ఫిబ్రవరి 2, సూర్య మేజర్ న్యూస్**

ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి. ఓటు హక్కు పై కళాజాత చే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి జిల్లాల వారిగా ఫామ్ 6,7,8 క్షుణ్ణంగా పరిశీలన. నియోజక వర్గాల వారిగా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ఫోటో ఓటరు జాబితా పై అధికారులను అడిగి తెలుసుకున్న ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు బి. భారతీ లక్ పతి నాయక్. స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 ఫోటో ఓటరు జాబితా రూపకల్పన పై సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్, అదిలాబాద్, కోమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు బి. భారతి లక్ పతి నాయక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయం తో పనిచేసి స్పష్టమైన జాబితా రూపొందించాలని 18,19 సంవత్సరాల వయసు ఉన్న ప్రతి ఒక్కరు ఓటరు జాబితా లో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని నూతన ఓటరు నమోదు చేసేందుకు వయస్సు నిర్ధారణ కొరకు జనవరి 1, 2024 న ప్రామాణికంగా తీసుకొని , గత నెల 22 వ తేదీ వరకు ముసాయిదా జాబితా స్వీకరించిన అభ్యంతరాలు, ఫిర్యాదులను ఫిబ్రవరి 2 వ తేదీన పరిశీలించి , 8 వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు . పోలింగ్ కేంద్రా లలో 1500 మంది ఓటర్లు ఉండేలా జాబితా రూపొందించటం లో రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు పరిశీలించాలని , రానున్న పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ఓటరు నమోదు, జాబితాలో సవరణలు ,మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తులను పకడ్బందీగా పరిశీలించాలని అన్నారు. జిల్లాల్లో 18 సంవత్సరాలు నిండిన వారి వివరాలు ఓటరు జాబితా లో నమోదు చేసి రు. స్పష్టమైన జాబిత రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు చేర్పులు నిబంధనల మేరకు పకడ్బందిగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి స్పష్టమైన ఓటరు జాబితా ఏర్పాటు చేయాలని కోరారు. కళా జాత ద్వారా కార్యక్రమాలు చేపట్టి విస్తృత ప్రచారం చేపట్టి ప్రజలలో అవగాహన కల్పించాలని, ముఖ్యంగా 18 సంత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరు నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. ఫామ్ 7,8 లో మార్పులు చేర్పుల, తొలగింపు చర్యలు పూర్తి స్థాయిలో సవరించి 6వ తేదీన ముసాయిదా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న స్వీప్ ఆక్టివిస్, ప్రత్యేక ఓటరు జాబితా రివిజన్ పై చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాల పై వివరించారు. ప్రతీ వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని , కళాశాలలో నోడల్ అధికారి నీ నియమించి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు అదిలాబాద్ కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలో చేపడుతున్న ఫోటో ఓటరు జాబితా పై వివరించారు. అనంతరం లంచ్ తరువాత జిల్లాల వారీగా 6,7,8 ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశం లో కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా పాలనాధికారులు హేమంత్ బోర్కడే, బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్, శ్యామల దేవి, ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్

**ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 02, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుండి విద్యానగర్ మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై లింబాద్రి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.